తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209

వరంగల్ సంపుటి : 2 సంచిక : 175 సోమవారం 29 - 07 - 2024 పేజిలు : 08 వెల : 5

# కెసిఆర్-కేటీఆర్‌లపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. దివంగత నేత జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జైపాల్‌రెడ్డి సేవలు కొనియాడారు. తాజా రాజకీయ పరిణామాలు, సంక్షేమ పథకాలు, రైతు రుణమాఫీల ప్రస్తావన కూడా తెచ్చారు. ఇదే వేదికగా బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.

**కేసీఆర్ కుటుంబానికే కష్టం..**

కేసీఆర్ అసెంబ్లీకి రారని కేటీఆర్ అంటారని.. కానీ మరుసటి రోజు పొద్దున్నే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారన్న విషయాన్ని రేవంత్ గుర్తుచేశారు. వారిద్దరి మధ్య సయోధ్య లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో జనం కష్టాల పాలయ్యారని మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లు అంటున్నారు.. కానీ నిజానికి కేసీఆర్ కుటుంబమే కష్టాల పాలయిందని చెప్పుకొచ్చారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గారెంటీలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రుణ మాఫీ చేస్తామని చెప్పానని అలాగే రుణ మాఫీ చేశామని తెలిపారు. జూలై 31 లోపు లక్షన్నర రుణ మాఫీ చేస్తామని అన్నారు. ఆగస్టు 12లోపు రూ. 2లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తామంతా కలిసి తిరిగి కార్యకర్తలను, నాయకులుగా గెలిపించే బాధ్యత తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం ..**

మరోవైపు.. దివంగత మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడే వ్యక్తి అని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. జైపాల్‌రెడ్డి చిత్రపటానికి సీఎం నివాళులు అర్పించారు. ఓడినా, గెలిచినా జైపాల్‌రెడ్డి పార్టీని వీడలేదని ఉద్ఘాటించారు. ఆయన వల్లే పదవులకు గౌరవం

2లో

# సీఎం బాధ్యతారాహిత్యంపై మండిపడిన నిర్మలా సీతారామన్



బెంగళూరు, తెలంగాణ ముచ్చట్లు :'వాల్మీకి కుంభకోణం' లో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారంనాడిక్కడ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బాధ్యతారాహిత్యంగా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. వాల్మీకి స్కామ్ లో బ్యాంకుల ప్రమేయం ఉన్నందున కేంద్ర ఆర్థిక మంత్రి బాధ్యత వహించాలంటూ సిద్ధ రామయ్య ఇటీవల చేసిన వ్యాఖ్యలపై సూటిగా నిర్మలా సీతారామన్ స్పందించారు. గిరిజన వాల్మీకి కమ్యూనిటీ సొమ్ములను దారి మళ్లించడమేనా మీరు చెప్పే న్యాయం? అని నిలదీశారు. ఎన్నికల సమయంలో 'న్యాయ్' అంటూ వాళ్లు (కాంగ్రెస్) మాట్లాడతారని, ఎస్సీ, ఎస్సిటీలకు వాళ్లు చేసిన న్యాయం ఇదేనా? అని ప్రశ్నించారు. కర్ణాటక మహర్షి వాల్మీకి షెడ్యూల్డ్ ట్రైబ్ కార్పొరేషన్‌లో రూ. 187 కోట్ల కుంభకోణం జరిగినట్టు సిద్ధరామయ్య ప్రభుత్వం ఆరోపణలను ఎదుర్కొంటోంది. ఇందులో రూ. 88 కోట్ల అక్రమంగా ట్రాన్స్‌ఫర్ చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. సిద్ధరామయ్య వాస్తవాలను దాచిపెట్టి కేవలం ఒక జాతీయ బ్యాంకుకు చెందిన అధికారుల ప్రమేయం ఉందనే కారణంతోనే కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు బనాయించేందుకు ప్రయత్నిస్తున్నారని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

కేంద్రంపై నిందవేసే ప్రయత్నం...

2లో

# ఢిల్లీ కోచింగ్ సెంటర్ విపత్తుపై ముఖ్యమంత్రి ఆరా

దేశరాజధాని ఢిల్లీలో ఓల్డ్ రాజేంద్ర నగర్ ప్రాంతంలో గల సివిల్స్ కోచింగ్ సెంటర్ భవంతిని వరద ముంచెత్తడంతో ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆరాతీశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌తో మాట్లాడిన సీఎం గారు ఘటన వివరాలు అడిగి, తెలంగాణ వాసులు ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించారు. ఈ ఘటనలో తెలంగాణ వాసులు ఎవరూ లేరని తెలిపిన రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్.. మృతుల్లో ఒకరైన తానియా సోని బీహార్ రాష్ట్రానికి చెందిన విద్యార్థిని అని, ఆమె తండ్రి విజయ్ కుమార్ గారు సింగరేణి సంస్థలో సీనియర్ మేనేజర్‌గా మంచిర్యాలలో పని చేస్తున్నారని ముఖ్యమంత్రికి తెలియజేశారు. బాధలో ఉన్న విజయ్ కుమార్ గారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని రెసిడెంట్ కమిషనర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. తానియా సోని మృత దేహాన్ని బీహార్ తరలించడానికి వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకుంటున్నారని, అవసరమైన సహాయం అందిస్తామని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ముఖ్యమంత్రి గారికి తెలియజేశారు.

# ఘనంగా జరుగుతోన్న బోనాల పండుగ



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : భాగ్యనగరంలో బోనాల వేడుక ఘనంగా జరుగుతోంది. ఆదివారం పాతబస్తీలోని లాల్ దర్వాజా శ్రీ సింహవాహిని అమ్మవారి బోనాల మహోత్సవం ప్రారంభమైంది. ఇవాళ ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు తరలివస్తున్నారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు కిటకిటగా మారాయి. ఈ ఏడాది లాల్ దర్వాజా 116 వ వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారు. తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కలు సమర్పిస్తున్నారు. బోనాల కార్యక్రమం సజావుగా సాగేందుకు రాష్ట్ర పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు అమ్మవారి శాంతి కళ్యాణం నిర్వహిస్తారు. రెండో రోజు రంగం భవిష్యవాణి, పోతరాజుల ఆటపాటలతో ఘటాల ఊరేగింపు ఉంటుంది. 500 కు పైగా పోలీసుల బందోబస్తు, ఆలయంచుట్టు సీసీ కెమెరాల నిఘా ఉంది. బోనాల సందర్భంగా ఆలయం వద్ద 5 క్యూ లైన్ లు ఏర్పాటు చేశారు. బోనాలు తెచ్చే మహిళా భక్తులకు రెండు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున అమ్మవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. పాతబస్తీలోని ప్రధాన 23 ఆలయాల వద్ద బోనాల జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**మద్యం దుకాణాలు బంద్..**

హైదరాబాద్ సిటీలోని కొన్ని ప్రాంతాల్లో ఇవాళ వైన్ షాపులు తెరుచుకోవు. 24 గంటల పాటు మద్యం దుకాణాలు బంద్ అని పోలీసులు ప్రకటించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి మందు షాపులు తెరిచినా.. లేదా రహస్యంగా ఆ ప్రాంతాల్లో మందు విక్రయించినా చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఇప్పటికే హెచ్చరించారు. ఎన్నికలు

2లో


# కేంద్ర మంత్రి కుమార స్వామికి తీవ్ర అనారోగ్యం

## ఆసుపత్రికి తరలింపు



బెంగళూరు, జులై 28: కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్. డి. కుమార స్వామి ఆదివారం తీవ్ర అనారోగ్యానికి

2లో



# మమతను అవమానించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం

2లో

# సివిల్స్ ఆశావహులు మృతి

## మూల్యం చెల్లించుకుంటున్న సామాన్యుడు



న్యూఢిల్లీ, జులై 28తెలంగాణ ముచ్చట్లు : న్యూఢిల్లీలోని సివిల్స్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోని వరద నీటిలో చిక్కుకుని ముగ్గురు సివిల్స్ ఆశావాహులు మృతి చెందారు. ఈ ఘటనపై ప్రతిపక్షనేత, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రభుత్వ సంస్థల్లో ప్రతి స్థాయిల్లో బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. దీంతో సామాన్య ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని కోచింగ్ సెంటర్ బెస్‌మెంట్‌లో పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులు ఇలా వరద నీటిలో చిక్కుకుని చనిపోవడం బాధాకరమన్నారు. సురక్షితమై, సౌకర్యవంతమైన జీవితాన్ని ప్రతి పౌరుడికి అందించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలపై ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కొద్ది రోజులు క్రితం న్యూఢిల్లీలో వర్షాల కారణంగా.. ఓ విద్యార్థి మరణించిన విషయాన్ని రాహుల్ గాంధీ గుర్తు చేశారు.

# సంపాదకీయం

## 'మను' బోణీ.. పారిస్ ఒలింపిక్స్ లో భారత్ కు తొలి పతకం

మిగతా అందరూ విఫలమైనా.. ఆమె ఆశలు నిలిపింది.. మొదటి రోజే మెరిసిన ఆమె రెండో రోజు పతకం కొల్లగొట్టింది. నిలకడైన ప్రదర్శనతో భారత్ కు పారిస్ ఒలింపిక్స్ లో బోణీ కొట్టింది. 10మీ ఎయిర్ పిస్టల్ ఫైనల్ లో భారత యువ షూటర్ మను బాకర్ కాంస్యం కొల్లగొట్టింది. శనివారం క్వాలిఫికేషన్ లో మను 580 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. ఈ ఈవెంట్ ఫైనల్ ఆదివారం జరిగింది. ఇదే ఈవెంట్లో మరో భారత షూటర్ రిథమ్ సాంగ్వాన్ 15వ స్థానంలో నిలిచి తప్పుకొంది. ఈమె 517 పాయింట్లు స్కోర్ చేసింది. అయితే, 582 పాయింట్లతో హంగేరి షూటర్ వెరోనికా మేజర్ టాప్ లో నిలిచింది. నిన్నటి రోజున తొలి సిరీస్ లో పది షాట్లకు 97 పాయింట్లు స్కోర్ చేసిన మను.. తర్వాత నిలకడైన ప్రదర్శనతో 27 ఇన్నర్ పదులు షూట్ చేసింది.

చరిత్ర పుటల్లోకి.. పారిస్ లో కాంస్యం సాధించడం ద్వారా ఒలింపిక్స్ షూటింగ్ లో పతకం సాధించిన తొలి భారత మహిళా షూటర్ గా మను బాకర్ సృష్టించింది. కాగా, టోక్యోలో జరిగిన 2020 ఒలింపిక్స్ (కరోనా కారణంగా 2021లో జరిగాయి) తొలి రోజే వెయిట్ లిఫ్టర్ చాను రజతం సాధించింది. పారిస్ లో మాత్రం రెండో రోజు పతకం లభించింది. అప్పట్లో బోణీ భారత బృందానికి, అభిమానులకు గొప్ప ఊపునిచ్చింది. ఈసారి ఆ అవకాశం లేదా? అని అభిమానులు నిరుత్సాహ పడుతుండగా మను అదరగొట్టింది. తోటివారంతా విఫలమైన వేళ.. చక్కటి ప్రదర్శనతో ఫైనల్ కు వచ్చింది. షూటింగ్ లో భారత్ కు అసలు పతకాల ఆశల్లేవ్. కానీ.. మను వాటికి ఊపిరి పోసింది.

పురుషులు.. ప్చ్.. పారిస్ ఒలింపిక్స్ పురుషుల 10మీ ఎయిర్ పిస్టల్ లో సరబ్‌జ్యోత్, అర్జున్ బరిలో దిగినా మొదట్లోనే విఫలమయ్యారు. అయితే, సరబ్ జ్యోత్ త్రుటిలో తుది పోరుకు దూరమయ్యాడు. ఎనిమిది మందికి ఫైనల్ చేరే అవకాశముండగా.. సరబ్‌జిత్ 577 పాయింట్లతో 9వ స్థానంలో నిలిచాడు. జర్మనీకి చెందిన రాబిన్స్‌తో సమానంగా స్కోర్ చేసినా.. ఎక్కువ ఇన్నర్ పదులతో రాబిన్స్ ముందంజ వేశాడు. రాబిన్స్ 17 ఇన్నర్ పదులు షూట్ చేయగా.. సరబ్ 16 దగ్గరే ఆగిపోయాడు. కాగా, అర్జున్ చీమా 174 పాయింట్లతో 18వ స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఇక 10 మీ ఎయిర్ రైఫిల్ ఈవెంట్లో రెండు భారత జట్లు క్వాలిఫికేషన్ దశలోనే నిష్క్రమించాయి. రమిత జిందాల్-అర్జున్ బబుతా జోడీ 628.7 పాయింట్లతో ఆరో స్థానంలో, ఇలవెనిల్ వలరివన్- సందీప్ సింగ్ ద్వయం (626.3) 12వ స్థానంతో సరిపెట్టుకుంది. పతకం సాధించే ఫైనల్స్ కు చేరాలంటే జట్లు టాప్-4లో నిలవాలి.

## అమర్‌నాథ్ యాత్ర సరికొత్త రికార్డు

### 29 రోజుల్లో 4.51 లక్షల మంది దర్శనం



శ్రీనగర్: దక్షిణ కశ్మీర్‌లోని పర్వతాల్లో భూమికి 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకునే యాత్రికుల సంఖ్య ఏటేటా పెరుగుతోంది. అమర్‌నాథ్ యాత్ర ఈ ఏడాది గత సంవత్సరం రికార్డును బద్దలుకొడుతూ సరికొత్త రికార్డును సృష్టించింది. కేవలం 29 రోజుల్లో 4.51 లక్షల మంది ఈ యాత్రలో పాల్గొని అమర్‌నాథ్ గుహల్లోని మంచు శివలింగాన్ని దర్శించుకున్నారు. జూన్ 29న ఈ యాత్ర ప్రారంభం కాగా, కేవలం 29 రోజుల్లోనే ఈ రికార్డు సాధించినట్టు అమర్‌నాథ్ ఆలయ బోర్డు (ఎస్ఏఎస్‌బీ) ప్రకటించింది. గత ఏడాది పూర్తి యాత్రాకాలంలో 4.45 లక్షల మంది అమరనాథుని దర్శించుకున్నట్టు తెలిపింది.కాగా, శనివారంనాడు సుమారు 8,000 యాత్రికులు అమరనాథుని దర్శించుకున్నారని, మరో 1,677 మందితో కూడిన బృందం జమ్మూలోని భాగ్‌వతి నగర్ యాత్రి నివాస్ నుంచి జమ్మూలోని పవిత్ర అమరనాథ గుహకు బయలుదేరిందని అధికారులు చెప్పారు. జూన్ 29న యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి అతి తక్కువ సంఖ్యలో యాత్రికుల బృందం బయలుదేరడం ఇదే మొదటిదని, వీరిలో 408 మంది యాత్రికులు తెల్లవారుజామున 3.35 గంటలకు 24 వాహనాల కాన్వాయ్ ఎస్కార్ట్‌తో బయలు దేరారని, మరో 1,269 మంది 43 వాహనాల ఎస్కార్ట్‌తో సౌత్ కశ్మీర్ పహల్‌గావ్ బేస్ క్యాంపు నుంచి బయలుదేరారని వారు తెలిపారు.సీఏపీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసుల విస్తృత భద్రతా ఏర్పాట్ల కారణంగా ఈ ఏడాది యాత్ర సజావుగా, ప్రశాంతంగా జరుగుతున్నట్టు ఎస్ఏఎస్‌బీ ప్రకటించింది. 52 రోజుల పాటు సాగే అమర్‌నాథ్ యాత్ర ఆగస్టు 29వ తేదీతో ముగుస్తుంది. అదే రోజు శ్రావణ పౌర్ణమి, రక్షాబంధన్ పండుగలు జరుపుకొంటారు.

## అఖిలేష్ రాజీనామా.. కొత్త ప్రతిపక్ష నేత ఎంపిక



లఖ్‌నవూ, జులై 28: ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా సమాజవాదీ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే మాతా ప్రసాద్ పాండేను ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. అయితే ఇప్పటి వరకు యూపీ అసెంబ్లీలో సమాజవాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. అయితే ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కనౌజ్ నుంచి ఎంపీగా అఖిలేష్ యాదవ్ ఎన్నికయ్యారు. దీంతో కర్హల్ అసెంబ్లీ స్థానానికి ఆయన రాజీనామా చేశారు. దాంతో అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఎంపిక అనివార్యమైంది.

**ఎస్పీ కీలక ప్రకటన...**

అలాంటి వేళ.. ఆ పార్టీ సీనియర్ నేతల్లో ఒకరైన మాతా ప్రసాద్ పాండేను ప్రతిపక్ష నేతగా పార్టీ అధిష్టానం నియమించింది. అలాగే యూపీ అసెంబ్లీలో విప్‌గా పార్టీ ఎమ్మెల్యే కమల్ అక్తర్, రాణిగంజ్ ఎమ్మెల్యే రాకేశ్ కుమార్ వర్మను డిప్యూటీ విప్‌గా నియమించింది. ఆదివారం లఖ్‌నవూలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కీలక నేతలతో అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సమావేశమైయ్యారు.

**సూపర్ సీనియర్ నేత.. అందుకే...**

అనంతరం ఈ మేరకు సమాజవాదీ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు పార్టీలోని అత్యంత సీనియర్ నేతల్లో మాతా ప్రసాద్ పాండే ఒకరు. ప్రస్తుతం ఆయన ఎటావా ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. గతంలో ఏడు సార్లు ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ క్రమంలో రెండు సార్లు యూపీ అసెంబ్లీ స్పీకర్‌గా సైతం మాతా ప్రసాద్ పాండే వ్యవహరించారు.

**లోక్‌సభ ఎన్నికల్లో పుంజుకున్న ఎస్పీ...**

మరోవైపు దేశంలోనే ఉత్తరప్రదేశ్‌లో అత్యధిక లోక్‌సభ స్థానాలు 80 ఉన్నాయి. అలాంటి రాష్ట్రంలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ చాలా స్థానాల్లో ఓటమిని చవి చూసింది.అయితే ఈ ఎన్నికల్లో సమాజావాదీ పార్టీ ఎంపీలు 37 స్థానాలను కైవసం చేసుకుంటేబీజేపీ మాత్రం 33 స్థానాలకు పరిమితమైంది.

**ఆర్ఎస్ఎస్ చీఫ్ కీలక వ్యాఖ్యలు..**

దీంతో యూపీలో పార్టీ ఓటమికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కారణమనే విమర్శలు సైతం వెల్లువెత్తాయి. అంతేకాదు.. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సైతం యూపీలో పార్టీ ఓటమిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో ఒకటికి రెండు సార్లు సీఎం యోగి, ఆర్ఎస్ఎస్ చీఫ్ భేటీ అయ్యారు. ఇంకోవైపు యూపీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు సైతం ఈ లోక్ సభ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించాయి. దాంతో ఆ యా పార్టీలు సైతం కొన్ని సీట్లలో విజయం సాధించిన సంగతి తెలిసిందే.

**సీఎం.. డిప్యూటీ సీఎంల మధ్య పెరిగిన దూరం...**

అదీకాక.. ఉత్తరప్రదేశ్‌లో సీఎం యోగికి డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యల మధ్య దూరం పెరిగిందనే ఓ ప్రచారం సైతం సాగుతుంది. అలాగే ఇటీవల పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో కేశవ్ ప్రసాద్ మౌర్యతోపాటు ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ భూపేంద్ర చౌదరి వేర్వేరుగా ఢిల్లీలో సమావేశమయ్యారు. ఆ క్రమంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి పార్టీ చీఫ్ జేపీ నడ్డా సూచించారు. ఇక బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కేశవ్ ప్రసాద్ మౌర్య పేరు వినిపిస్తుంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఈ ఏడాది డిసెంబర్‌లో ఎన్నుకునే అవకాశముంది.

## ఘనంగా జరుగుతోన్న బోనాల పండుగ

అయిపోయాయి కదా.. మళ్లీ ఇప్పుడు వైన్స్ బంద్ ఏమిటనుకుంటున్నారా.. మహాంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ సిటీలో జులై 28 ఉదయం ఆరుగంటల నుంచి 29వ తేదీ ఉదయం ఆరు గంటల వరకు మద్యం షాపులు మూసివేయాలని హైదరాబాద్ పోలీసులు ప్రకటించారు.

**పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు..**

సౌత్ ఈస్ట్ జోన్‌లో చాంద్రాయణగుట్ట, బండ్లగూడ వంటి ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 24 గంటలపాటు మద్యం దుకాణాలు మూసివేస్తారు. సౌత్ జోన్‌లో చార్మినార్, కమాటిపుర, హుస్సేనీ ఆలం, ఫలక్‌నుమా, మొఘల్‌పురా, చత్రినాక, షాలిబండ, మీర్‌చౌక ప్రాంతాల్లో జులై 28 ఉదయం 6 గంటల నుంచి రెండు రోజులపాటు కల్లు, వైన్ షాపులు, హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్ లు, మద్యం విక్రయించే సంస్థలు మూసి ఉంటాయని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఆషాఢ మాసం ప్రారంభం నుంచి నగర వ్యాప్తంగా బోనాల పండగ వైభవంగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శ్రీ మహంకాళి లాల్ దర్వాజ బోనాల వేడుకల సందర్భంగా అంబారీ పై అమ్మవారి ఊరేగింపు వేడుకలు జరగనున్నాయి. ఓల్డ్ సిటీలోని పలు ప్రాంతాల మీదుగా ఈ యాత్ర కొనసాగుతుంది. భారీ ఎత్తున భక్తులు ఈ వేడుకలో పాల్గొంటారు. ఈ క్రమంలో జులై 28, 29 తేదీల్లో హైదరాబాద్ నగరంలో వైన్ షాపులు పూర్తిగా మూసివేయనున్నారు. బోనాల పండుగ జరగనున్న పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

## కేసీఆర్-కేటీఆర్‌లపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు

వచ్చిందని వ్యాఖ్యానించారు. జైపాల్‌రెడ్డి విలువలు పాటించారు.. నేర్పించారని తెలిపారు.

**కల్వకుర్తిని అభివృద్ధి చేస్తా..**

జైపాల్‌రెడ్డి శిష్యులం, అనుచరులమని గర్వంగా చెప్పుకుంటారని అన్నారు. 2014లో జైపాల్‌రెడ్డిని సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే.. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉండేదని గుర్తుచేశారు. ఆయనకి పదవుల వల్ల గౌరవం రాలేదని, జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం వచ్చిందని చెప్పారు. కల్వకుర్తిని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో చెప్పానని వివరించారు. కల్వకుర్తిలో 100 పడకల ఆస్పత్రి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆమనగల్లులో డిగ్రీ కాలేజ్ మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**నేను నల్లమల బిడ్డనే..**

"నేను ఎంత ఎత్తుకు ఎదిగినా.. నల్లమల బిడ్డనే.. నా ఎదుగుదలకు దోహదం చేసిన కల్వకుర్తి, నల్లమలను ఎప్పటికీ మరచిపోలేను. జైపాల్ రెడ్డి గురించి మాట్లాడాలంటే చాలా ఆలోచించాలి.. వారి జీవితం.. సిద్ధాంతాలు చాలా ఆదర్శవంతం. జైపాల్ రెడ్డి అప్పటి స్పీకర్ మీరా కుమార్‌కు చెప్పి మూడ్ ఆఫ్ ది హౌస్‌తో తెలంగాణ ఏర్పాటు చేశారు. అప్పట్లో రాష్ట్రానికి ఎవరు సీఎం అవుతారో చెప్పనందున 2014లో కాంగ్రెస్ ఓడిపోయింది. అప్పట్లో సీఎంగా జైపాల్ రెడ్డి పేరును ప్రకటించి ఉంటే తప్పక గెలిచేది. కానీ ఇప్పుడు కల్వకుర్తి మనిషిని సీఎంగా నేను వచ్చాను" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కాకినాడ జిల్లాలో దారుణం

### ముగ్గురు అన్నదమ్ములు మృతి..

**కాకినాడ, తెలంగాణ ముచ్చట్లు :** గండేపల్లి మండలం మురారి వద్ద దారుణ ఘటన చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదం ఓ కుటుంబాన్ని చిదివేసింది. ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడిపోయిన ఘటనలో తల్లికి తీవ్రగాయాలు కాగా.. ముగ్గురు కుమారులు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం తాడేరుకు చెందిన నంగలం దుర్గ అనే మహిళకు రాజు, ఏసు, అఖిల్ అనే ముగ్గురు కుమారులు ఉన్నారు. వారంతా కూలి పనులు చేసుకుంటూ బతుకు వెళ్లదీస్తున్నారు. పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి కొద్ది రోజులపాటు డబ్బులు సంపాదించి తిరిగి స్వగ్రామానికి వస్తుంటారు. ఇదే క్రమంలో వీరంతా ఇవాళ(ఆదివారం) ఉదయం 4గంటల సమయంలో నర్సీపట్నం నుంచి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వెళ్తున్నారు. గండేపల్లి మండలం మురారి గ్రామ శివారు వద్ద రాగానే వర్షం కారణంగా బైక్ ఒక్కసారిగా అదుపుతప్పి అందరూ రోడ్డుపై పడిపోయారు.

## కేంద్ర మంత్రి కుమార స్వామికి తీవ్ర అనారోగ్యం

గురయ్యారు. దీంతో సిబ్బంది వెంటనే ఆయన్ని బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బెంగళూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేంద్ర మంత్రి కుమారస్వామి మాట్లాడుతున్నారు. ఆ క్రమంలో ఆయన ముక్కు నుంచి ఒక్కసారిగా రక్తం స్రవించడం ప్రారంభమైంది. ఈ విషయాన్ని విలేకర్లు గమనించి.. వెంటనే కేంద్ర మంత్రికి తెలియజేశారు. దీంతో అప్రమత్తమైన భద్రత సిబ్బంది వెంటనే ఆయన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

## మమతను అవమానించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం

ముంబై: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన 'నీతి ఆయోగ్' సమావేశంలో పశ్చమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రసంగిస్తుండగా మైక్ కట్టివేయడం ఆమెను అవమానించడమేనని శివసేన నేత సంజయ్ రౌత్ అన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తుండగా మైక్ ఆపేసే ప్రక్రియ ప్రజస్వామ్య సూత్రాలకు విరుద్ధమని చెప్పారు. నీతి ఆయోగ్ అంటే ఆర్థిక కమిషన్ అని, దానిని పండిట్ జహహర్‌లాల్ నెహ్రూ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆ పేరును నీతి ఆయోగ్‌గా మార్చినంత మాత్రాన ఆ పేరు చెప్పి రాజకీయాలు చేయడం ఎంతమాత్రం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక సమస్యలు ఉంటాయని, వాటిని తెలిపేందుకు అవకాశం ఇవ్వాలన్నారు.

మా సీఎం ఉత్త చేతులతో వచ్చారు..

కేంద్ర బడ్జెట్‌లో మహారాష్ట్రకు నిధుల కేటాయింపు, పన్నుల పంపిణీ వ్యవహారంపై కూడా ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై సంజయ్ రౌత్ విమర్శలు గుప్పించారు. కేంద్రం కేటాయించిన నిధులు దేశ ప్రజలకు చెందినవని, వివిధ పన్నుల రూపేణా వీటిని వసూలు చేస్తుంటారని చెప్పారు. అలాంటప్పుడు మహారాష్ట్రకు బడ్జెట్‌లో దక్కిందేమిటి? అని ప్రశ్నించారు. తమ ముఖ్యమంత్రి ఖాళీ చేతులతో తిరిగొచ్చారని విమర్శించారు.

## సీఎం బాధ్యతారాహిత్యంపై మండిపడిన నిర్మలా సీతారామన్

బ్యాంకుల ప్రమేయం ఉన్నందున కేంద్ర ప్రభుత్వమే వాల్మీకి స్కామ్‌కు బాధ్యత వహించాలని సిద్ధరామయ్య ఇటీవల వ్యాఖ్యానించారు. దీనిపై నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఏమాత్రం బాధ్యత లేకుండా ఆయన మాట్లాడుతున్నారని అన్నారు. "మీ మంత్రి రాజీనామా చేశారు. ప్రైవేటు అకౌంట్లలోకి సొమ్ములు మళ్లించారని మీ వాళ్లే చెబుతున్నారు" అని ఆమె పేర్కొన్నారు. వాల్మీకి కుంభకోణానికి సంబంధించి బ్యాంకు అధికారులపై చర్యలు ఇప్పటికే తీసుకున్నామని, వారిపై తదుపరి చర్యలు కూడా ఉంటాయని చెప్పారు. ఎవరినీ తాము కాపాడే ప్రసక్తే ఉండదన్నారు. వాల్మీకి స్కామ్ ఆరోపణలపై కర్ణాటక మంత్రి రాజీనామా చేయడాన్ని ప్రస్తావిస్తూ, ఎవరి పర్యవేక్షణలో ఇది జరిగింది? ఆరోపణలను తప్పించుకునేందుకా? అసలు కుంభకోణం జరగనే లేదని చెప్పేందుకా? అని నిలదీశారు. సిద్ధరామయ్య ఆర్థిక మంత్రిగా ఉన్నప్పటికీ డబ్బులు అక్రమంగా ట్రాన్స్‌ఫర్ అయిన విషయం ఆయనకు తెలియకపోవడం విడ్డూరమన్నారు. అధికారులపై బ్యాకు ఇప్పటికే చర్యలు తీసుకుందన్నారు. ఇందులో మంత్రి ప్రమేయం ఏమిటి? ఆర్థిక మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి అక్రమంగా నిధుల బదలాయింపు జరుగుతున్నా ఎందుకు ఆపలేకపోయారు? అని ప్రశ్నించారు.

**అసలు స్కామ్ ఏమిటి?**

వాల్మీకి కార్పొరేషన్ అకౌంట్స్ సూపరింటెండెంట్ చంద్రశేఖరన్ పి ఆత్మహత్య చేసుకోవడంతో ఈ కుంభకోణం వెలుగుచూసింది. నిధుల వ్యవహారం, కార్పొరేషన్ పాత్ర, బ్యాంకు అధికారుల ప్రమేయంపై ఆయన సూసైట్ నోట్‌లో వివరంగా రాశారు. వాల్మీకి కార్పొరేషన్‌కు చెందిన రూ.187.33 కోట్లు వివిధ అకౌంట్లలో ఉంచారు. ఇందులో రూ.40 కోట్లు ప్రభుత్వ ట్రెజరీలో ఉన్నాయి. ఈ మొత్తాన్ని ఎంజీ రోడ్డులోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌కు మళ్లించారు. మొత్తం రూ.187.33 కోట్లలో రూ.88.63 కోట్లు తెలంగాణలోని కనీసం 217 బ్యాంకు అకౌంట్లకు అక్రమంగా ట్రాన్స్‌ఫర్ చేశారు.ఈ కుంభకోణంపై విచారణ చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కర్ణాటక మాజీ మంత్రి బి.నాగేంద్రను అరెస్టు చేసింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**- తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**- కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**- క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ**





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. తొలుత పాలేరులో సైడ్ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా వరకు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. పల్లెల్లో మురుగునీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. ఇందుకోసం సీసీ, బీటీ రోడ్ల వెంట, వీధుల్లో పూర్తిస్థాయిలో డ్రైనేజీలు నిర్మిస్తామని అన్నారు. పారిశుధ్య సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని, తమది మాటల ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపుతున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తామని ప్రకటించారు.

**37 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

వివిధ అనారోగ్య సమస్యలతో ప్రైవేటు హాస్పిటళ్లలో చికిత్స చేయించుకున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు 37 మందికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు లోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. తద్వారా మొత్తం రూ. 8,16,500 లబ్ధి చేకూరింది. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, మంగీలాల్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, జొన్నలగడ్డ రవి, రామ సహాయం మాధవి రెడ్డి, హాఫీజుద్దీన్, మంకెన వాసు, బజ్జూరి వెంకటరెడ్డి, భీష్మా చారి, యడవల్లి రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శీలం వీరభద్రం, పుల్లారెడ్డి, రామిరెడ్డి, పెంద్ర అంజయ్య, జీవన్ రెడ్డి, రమేష్ రెడ్డి , మామిడి వెంకన్న, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పులకరించి నారి లా..


**పొలానికి వచ్చి మంత్రి పొంగులేటి పలకరించడంతో ఆనందం వ్యక్తం చేసిన మహిళా కూలీలు**





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** "ఏం అక్కా ఎలా ఉన్నారు. ఓ.. చెల్లే.. పనులు ఎలా జరుగుతున్నాయి. ఏం రకం విత్తనాలు వేశారు.." అంటూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇలా మహిళా కూలీలను ఆత్మీయంగా పలకరించి.. ఆనందింపజేశారు. ఆదివారం తురకగూడెం పర్యటన ముగించుకొని తిరిగి వస్తుండగా రోడ్డు వెంట ఓ పొలంలో నాటు వేస్తున్న కూలీలను చూసి .. తన వాహనాన్ని ఆపుజేయించారు. వారి వద్దకు వెళ్లి.. యోగ క్షేమాలు తెలుసుకున్నారు. మహిళా రైతు అర్వపల్లి పద్మ, ఇతర మహిళా కూలీలతో మాట్లాడి.. స్థానికంగా సాగు వివరాలను ఆరా తీశారు. పిల్లలు ఏం చదువుతున్నారు.. అంతా బాగే కదా.. అంటూ ఆప్యాయంగా మాట్లాడారు. దీంతో వారంతా కరచలనాలు చేసి.. శీనన్నా.. అంతా బాగున్నాం అన్న.. చాలా సంతోషం అన్నా అంటూ.. ఆనందంతో ఆ నారీమణులు పులకరించారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు



**తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల:** హైదరాబాదులో బోనాల పండుగ సందర్భంగా మల్లాపూర్ లోని నల్ల పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఆదివారం జనగామ జిల్లా బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి రమాదేవి శ్రీకాంత్ గౌడ్ దంపతులు పాల్గొన్నారు.మల్లాపూర్ లోని తన నివాసం నుండి బోనం పట్టు వస్త్రాలతో బయల్దేరి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజ లు చేశారు. అనంతరం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ లాల్ దర్వాజ అమ్మవారు,నల్ల పోచమ్మ బోనాలకు హైదరాబాద్ లో ప్రత్యేక స్థానముందన్నారు.అమ్మవారిని దర్శించుకుంటే సకల బాగ్యాలు కలుగుతా యని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండుతాయాని, ప్రజలు ప్రగాఢ విశ్వాసంతో ఆరాధిస్తారన్నారు.అంతకుముందు ఆలయ కమిటీ నిర్వాహకులు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాస్ రెడ్డిని మరియు బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ గారిని శాలువతో సత్కరించారు.అమ్మవారి దీవెనలు రాష్ట్ర ప్రజలందరి పై ఉండాలని బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ వేడుకున్నట్లు తెలిపారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ప్రక్రియను

# వేగవంతం చేయండి

**-ఖమ్మం కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల ఆదేశాలు**



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** జర్నలిస్ట్ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి సత్వరమే ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఖమ్మం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్, నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో ఆదివారం క్యాంప్ కార్యాలయంలో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో చర్చించి ఖమ్మం నగరంలో అవసరమున్న చోట ఖబరస్థాన్, షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోనీ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం ఉండేలా చూడాలన్నారు. శిథిలావస్థలో ఉన్న సోషల్ వెల్ఫేర్ , మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ తో పాటు ఇతర ప్రభుత్వ స్కూల్స్ ఏవైనా ఉంటే తక్షణమే ఖాళీ చేసి వాటిని కూలగొట్టి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అవసరమున్న చోట తాత్కాలిక భవనాల్లో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలనీ మంత్రి తుమ్మల సూచించారు. ఖమ్మం కార్పొరేషన్ లో శానిటేషన్ విషయంలో అపరిశుభ్రత ఉందని, అసౌకర్యంగా ఉందని ప్రజల నుంచి పిర్యాదులు ఉన్నాయని, మున్సిపల్ కమిషనర్ సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఖమ్మం నగరంలో వరద నీరు ఎక్కడ నిలవకుండా డ్రైనేజ్ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా మెరుగు పరచాలని సూచించారు. సారథి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి సత్వరమే ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ స్థలాల్లో పరిశుభ్రత ఉండేలా యజమానులకు తగిన ఆదేశాలు జారీ చేసి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పౌర సమాజానికి పెను విపత్తుగా మారిన గంజాయి డ్రగ్స్ మహమ్మారి ఖమ్మం లో కనపడకుండా చేయాలన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ ప్రజలకు ఆహ్లాదం పంచేలా మౌలిక వసతుల కల్పన చేయాలనీ, మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు రహదారి మంజూరు అయిన నిర్మాణం సత్వరమే చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశాలు ఇచ్చారు. అర్బన్ పార్క్ లో ఆహ్లాదం కోసం ఏయే శాఖలు నిర్మాణం చేపట్టాలో శాఖల వారీగా నివేదిక తయారు చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను మణిహారంలా తీర్చిదిద్దాలనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# సెప్టెంబర్ 8న గెంటేల నారాయణరావు వర్ధంతి



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** సెప్టెంబర్ 8న యస్ఆర్ &బిజీయన్ ఆర్ కళాశాల భూరి విరాళం ధాత గెంటేల నారాయణరావు 63వవర్ధంతి జరపాలని యస్ఆర్ పాషా బిజీయన్ ఆర్ కళాశాలపూర్వ విద్యార్థుల సంఘం కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. ఆదివారం విడియో కాలనీలో వి.ఆనంద్ కుమార్ అధ్యక్షతన జరిగిన యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం కార్యవర్గ సమావేశం ఉమేరకు నిర్ణయం తీసుకుంది. పూర్వ విద్యార్థి సంఘం సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమల రావు కార్యవర్గం తీర్మానాన్ని పత్రికలకు విడుదల చేశారు. యస్ఆర్&బిజీయన్ఆర్ కళాశాల లో జరిగే ఈకార్యక్రమంలో 1) అఖండ జ్ఞాన జ్యోతి గెంటేల నారాయణరావు బయోగ్రఫీ,2) చదువులమ్మ ఒడిలో.....జ్ఞాప"కాలం"!? అను రెండు పుస్తకాలు పూర్వ విద్యార్థి సంఘం ప్రచురణ లు ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం కు జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు తో పాటు పూర్వ విద్యార్థి ప్రముఖులను ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థుల గెట్ టు గెదర్,నూతన జనరల్ బాడీ కార్యక్రమం జరుగుతోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా యస్ఆర్& బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి మిత్రులు, కళాశాల పూర్వ అధ్యాపకులు,గెంటేల నారాయణ రావు బందువర్గం ను ఈకార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. మణిభూషనా చారి, యం.పుల్లయ్య, ఆలేటి శ్రీనివాస్, షౌకత్ ఆలీ, గోపి శెట్టి వెంకటేశ్వరరావు,నాళ్ళబానూచందర్, తదితరులు కార్యవర్గ సమావేశం లో పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాద్యాయులుగా జానిమియా,అయోధ్య



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన షేక్ జానిమియ, మద్దెల అయోధ్యరాములు ఉత్తమ ఉపాద్యాయులుగా రెవిన్యూ,సమాచార, గృహానిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా సన్మానం,మరియు అవార్డు అందుకున్నారు.

# పాలేరు నియోజకవర్గ నిరుద్యోగులకు పొంగులేటి శీనన్న కానుక

## - గ్రూప్ 2,3, ఎస్.ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ
## - రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ ఆధ్వర్యంలో కోచింగ్ క్యాంప్




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** పాలేరు నియోజకవర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న గ్రామీణ నిరుద్యోగులకు తెలంగాణ రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. రాష్ట్రంలో పోటీపరీక్షలకు అత్యున్నత శిక్షణా సంస్థ రైట్ ఛాయిస్ అకాడమీ సహకారంతో త్వరలో జరగనున్న గ్రూప్2,3 పరీక్షలతో పాటు రాబోయే పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి పొంగులేటి శీనన్న నిరుద్యోగ కానుక పేరిట ఉచిత కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మంత్రి విడుదల చేశారు. పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగులంతా.. ఈ శిక్షణా శిబిరాన్ని ఉపయోగించుకొని తమ కలల ఉద్యోగాన్ని సాధించేందుకు కృషిచేయాలని పొంగులేటి ఆకాంక్షించారు. గతంలో కూడా తాను ఎంపీగా ఉన్న సమయంలో రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ సహకారంతో ఏర్పాటు చేసిన కోచింగ్ క్యాంప్ లో వందలాదిమంది ఉద్యోగాలు సాధించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి ఫ్యాకల్టీల సహకారంతో పోటీ పరీక్షల శిక్షణతో పాటు, మాక్ టెస్టులు, ఉచిత స్టడీ మెటీరియల్ ను ఈ శిక్షణా శిబిరంలో అందించనున్నట్లు తెలిపారు. పాలేరు నియోజవకర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న వారంతా.. ఆగస్ట్ 9లోపు అభ్యర్థి పేరు, గ్రామం, మండలం వివరాలను 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో పంపాలని మెండెం కిరణ్ కోరారు. వేలకు వేలు ఫీజులు కట్టి కోచింగ్ తీసుకోలేని గ్రామీణ విద్యార్థుల కోసం మంత్రి పొంగులేటి ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోనే.. నిరుద్యోగుల కోసం ఉచిత కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్న మొదటి ప్రజాప్రతినిధి పొంగులేటి శీనన్న కావడం విశేషం.

# రోడ్ల పై కేజీ వీల్స్ తో వెళితే చర్యలు తప్పవు

## హసన్ పర్తి సి.ఐ సురేష్



**హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు :** రోడ్ల పై ట్రాక్టర్లు కేజీ వీల్స్ తో వెళితే చట్ట ప్రకారంగా కేసులు నమోదు చేస్తామని హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాల ట్రాక్టర్ ఓనర్లకు, డ్రైవర్లకు, రైతులకు సి.ఐ సురేష్ తెలియజేశారు. ప్రస్తుతం పొలాలు దమ్ము చేసే సమయం కాబట్టి పొలాలు దమ్ము చేయడానికి ట్రాక్టర్స్ కేజీ వీల్స్ ఉపయోగిస్తున్నారని ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు కేజీ వీల్స్ తో సహా రోడ్లపై వెళ్లడం వల్ల బి.టి రోడ్లు,సి.సి రోడ్లు డ్యామేజ్ అయ్యి సాధారణ రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కనుక కేజీ వీల్స్ తో రోడ్లపై వెళ్లకూడదని అన్నారు. ఆదివారం రోజున మడిపల్లి గ్రామ శివారులో మాచర్ల సాయి తన ట్రాక్టర్ కేజ్ వీల్స్ తో సహా ట్రాక్టర్ బీటీ రోడ్డుపై వెళ్తుండగా ఆపి అతనిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా చూడాలి

## - గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి
## - కెయూసి ఇన్స్పెక్టర్ సంజీవ్

**హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు:** గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసి రిమండ్ కు తరలించినట్లు కేయూసి ఇన్స్పెక్టర్ సంజీవ్ తెలియజేశారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రోజున ఎస్సై రాజ్ కుమార్ సిబ్బంది తో కలిసి ఒఆర్ఆర్ మీదుగా రెడ్డీపురం రోడ్డు వైపు పెట్రోలింగ్ చేసే క్రమంలో పెగడపల్లి గ్రామం వద్ద చెట్ల పొదల మధ్యలో ముగ్గురు యువకులు కూర్చుని గంజాయి సేవించడాన్ని గమనించిన కేయూ పోలీసులు పట్టుకుని వివరాలు అడగగా పుల్లూరి రాజేష్.ఖానాపూర్, పపావత్ అనిల్. రాగం పేట, ఖానాపూర్, ఆలువాల విపిన్ కుమార్. ఎల్లాయి గూడెం చిన్నరావుపేట అని తెలిపారు. వారి వద్ద నుండి సుమారు 50గ్రాముల ఎండు గంజాయి, 2మొబైల్ ఫోన్లు స్వాదినం చేసుకుని కెయూసి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. ఈ సందర్భంగా కెయూసి ఇన్స్పెక్టర్ సంజీవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి మత్తు పదార్థాలను




నివారించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ వ్యవస్థ అహర్నిశలు శ్రమిస్తుందని యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా అందరు గంజాయి నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపినిచ్చారు. ఈ కేసు దర్యాప్తు లో భాగమైన సిబ్బంది యండి.షబ్బీర్,శ్యామ్ రాజ్,రజిని కుమార్,సతీష్ కుమార్ లను ఇన్స్పెక్టర్ అభినందించారు.

# యాప్సెట్ కౌన్సిలింగ్ పోర్టల్ లో ఎస్బిఐటికి ఎటానమస్





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఇటీవల ఎస్బిఐటీ కళాశాలకు యూజీసీ న్యూఢిల్లీ వారు 10 సంవత్సరాల పాటు ఎటానమస్ హోదాను కేటాయించిన నేపథ్యంలో ఈ ఎటానమస్ హోదాను జేఎన్టీయూ హైదరాబాద్ వారు కూడా అప్రూవల్ చేయగా, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ వారు అప్సెట్ ( ఎంసెట్) కౌన్సిలింగ్ పోర్టల్లో ఎస్బిఐటి కళాశాలను ఎటానమస్ గా గుర్తించడం జరిగినదిని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు దీనికి ఆయన జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ బుర్రా వెంకటేశం, స్టేట్ కౌన్సిల్ అధికారులకు, ఎంసెట్ కన్వీనర్ శ్రీనివాస రావు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటానమస్ కళాశాలలో విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన విద్యను అభ్యసించే అవకాశం కలిగిందన్నారు. ఎటానమస్ హోదా వలన ఎస్బిఐటిలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉత్తమ అకాడమిక్స్, ట్రైనింగ్, పేరెన్నికగన్న బహుళ జాతి సంస్థలలో అత్యుత్తమ ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి అని అన్నారు. కావున విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని ఎంసెట్ కౌన్సిలింగ్ లో ఎస్బిఐటీ కళాశాలను తమ తొలి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని సూచించారు.

# కొత్తగా వచ్చినటువంటి గద్వాల్ డిపో డిఎం మురలీకృష్ణ



**తెలంగాణ ముచ్చట్లు జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ ప్రతినిధి :** జోగులాంబ గద్వాల జిల్లా టిజిఎస్ ఆర్టీసీ నూతన బస్సు డిపో మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన మురలీకృష్ణ డి ఎం రాజోలి నుంచి బస్సు ఇన్ ఫార్మర్ ఎం. చిన్నరాజు గద్వాల డిపో కార్యాలయంలో నూతన డిఎం గారిని కలిసి పుష్పగుచ్చం అందజేసి జరిగింది..రాజోలి గ్రామ ప్రజల విషయాలను గూర్చి ప్రయాణికులు ఇబ్బంది పడకుండగా బస్సు సౌకర్యం ఉండాలంటూ చెప్పడం జరిగింది ఆయనతో ముచ్చటించడం జరిగింది . ఇన్ ఫార్మర్ చిన్ రాజ్ ఎల్లగౌడు రాజ్ పాల్గొన్నారు.

# ఆప్ ప్రభుత్వమే లక్ష్యంగా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ విమర్శలు




న్యూఢిల్లీ, జులై 28: భారీ వర్షాల కారణంగా రాజేంద్రనగర్‌లో వరద నీటిలో చిక్కుకుని సివిల్స్ ఆశావహులు ముగ్గురు మృతి చెందారు. అలాగే భారీ వర్షాల నేపథ్యంలో కరెంట్ షాక్‌తో మరో విద్యార్థి మృతి చెందాడు. దేశ రాజధానిలో చోటు చేసుకున్న ఈ తరహా ఘటనలపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి కె సక్సెనా ఆదివారం ఎక్స్ వేదికగా స్పంధించారు. ఆ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ విమర్శలు గుప్పించారు.

**స్పందించిన ఢిల్లీ ఎల్జీ..**

నేరపూరితమైన నిర్లక్ష్యం, ప్రాథమిక నిర్వహణలో వైఫల్యానికి ఈ సంఘటనలు అద్దం పడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో మురికి నీటి డ్రైనేజీకి అందుకు సంబంధించిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో సంబంధిత ఏజెన్సీలు, వ్యవస్థలు అన్నీ కుప్పకూలాయని పేర్కొన్నారు. ఢిల్లీలో ప్రస్తుతం చోటు చేసుకున్న ఘటనలుగత దశాబ్దంగా లేదా అంతకంటే ఎక్కువ కాలంగా ఈ నగరం ఎదుర్కొన్న దుష్పరిపాలన దుస్థితికి అద్దం పడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవల కరెంట్ షాక్‌తో ఢిల్లీలో ఏడుగురు మరణించిన విషయాన్ని ఢిల్లీ ఎల్జీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో కీలకమైన భద్రతా సమస్యలతోపాటు రాజధానిలో మెరుగైన మౌలిక సదుపాయాలు, అత్యవసర ప్రతిస్పందన కోసం తక్షణచర్యలుచేపట్టాల్సిన అవశ్యకతనుఈసందర్భంగా ఆయన నొక్కి చెప్పారు.

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలతో ఢిల్లీ పోలీసులు, ఢిల్లీ అగ్నిమాపక శాఖ సిబ్బందితో సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. అలాగే సహాయక చర్యలను తాను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే పాత రాజేంద్రనగర్‌లో సివిల్స్ ఆశావహుల మృతిపై నివేదిక అందజేయాలని ఇప్పటికే డివిజనల్ కమిషనర్‌ను ఆదేశించామని తెలిపారు.

# యస్.సి.వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

## -ఆగస్టు 8,9 తేదీలలో చలో ఢిల్లీ జయప్రదం చేయండి
## -మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు మైస ఉపేందర్

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:** ఈ పార్లమెంట్ సమావశాల్లోనే యస్.సి.వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి, తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు యస్.సి.వర్గీకరణలో 12% వాట కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు మైస ఉపేందర్ డిమాండ్ చేశారు. మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా డా.పిడమర్తి.రవి నాయకత్వంలో ఆగస్టు 8,9 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమానికి రాష్ట్ర మాదిగ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని, యస్.సి. వర్గీకరణ సాధనకు,తెలంగాణ రాష్ట్ర మాదిగల వాట 12% రిజర్వేషన్ సాధనకు పూర్తి మద్దతుగా నిలవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎంపిలు యస్.సి. వర్గీకరణ కోసం కృషి చేయాలని,బి.జే.పి. పార్టీ మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# కల్వకుర్తి సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు

-కల్వకుర్తికి వంద పడకల ఆసుపత్రి

-హైదరాబాద్, కల్వకుర్తి రోడ్డు నాలుగు లైన్లు నిర్మాణం

-సూదిని జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం






**తలకొండపల్లి, తెలంగాణ ముచ్చట్లు :** కల్వకుర్తి నియోజకవర్గం కొట్ర గేట్ సమీపంలో దివంగత నేత కేంద్ర మంత్రి ఉత్తమ పార్లమెంట్ అవార్డు గ్రహీత సూదిని జైపాల్ రెడ్డి, క్యాంశ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు.మొదటగా కల్వకుర్తి పట్టణంలో భారీ బహిరంగ సభలో కల్వకుర్తికి వరాల జల్లు కురిపించారు. కల్వకుర్తికి 100 పడకల హాస్పటల్ ను మంజూరు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కోసం 180 కోట్ల రూపాయల నిధులను ఇస్తున్నానని తెలిపారు. మాడుగుల మండలాన్ని అన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని. అన్ని తండాలకు బీటీ రోడ్లు వేసి బాధ్యత నాది, హైదరాబాద్ కల్వకుర్తి రోడ్డు 4 వరుసల రోడ్డు మంజూరు చేస్తున్నానని, కల్వకుర్తి శాసన సభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి కి,తోడుగా మీరు రేవంత్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గంన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే యువకులను నిరుద్యోగుల నుంచి కంపెనీల ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తానని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతానని, రాబోయే సర్పంచ్, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, కౌన్సిలర్స్, ఎన్నికలు రాబోతున్నాయి కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని భారీ మెజారిటీతో కార్యకర్తలను ను గెలిపించుకునే బాధ్యత నాయకులందరూ తీసుకుని కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని తెలిపారు. అనంతరం జయపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ చేయడం జరిగింది.

## అబ్దుల్ కలాం ఆశయ సాధనే యువత ధ్యేయం కావాలి

### డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క




**ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు :** అబ్దుల్ కలాం స్ఫూర్తి గీతం "కలామిజం' సాంగ్ సిడిని ఆవిష్కరించిన తెలంగాణ డిప్యూటీ సీఎం ,ప్రపంచ వేదికలపై భారత్ గర్వకారణానికి మూల పురుషుడు అయిన నేటి యువతకు నిజమైన స్ఫూర్తి ప్రధాత, దేశం గర్వించ దగ్గ గొప్ప దేశభక్తులు భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చూపిన బాటలో నడుస్తూ దేశ ప్రగతిలో యువత భాగసామ్యం కావాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టీ విక్రమార్క దేశ యువతకు పిలుపు నిచ్చారు . వైబ్రంట్స్ ఆఫ్ కలామ్ ఆర్గనైజేషన్ ఆధర్యంలో సంస్థ వ్యవస్థాపకులు విజయ్ కలాం నాయకత్వ%శీ%లో హైదరాబాద్ లోని "ప్రజాభవన్" లో 9వ వర్ధంతి వేడుకలు జరిగాయి . డిప్యూటీ సీఎం ముఖ్య అతిధిగా హాజరయ్యారు . ప్రముఖ సినీ సంగీత దర్శకులు చరణ్ అర్జున్ సంగీతం అందించి స్వర పరిచిన అబ్దుల్ కలాం స్ఫూర్తి గీతం "కలామిజం' సిడిని ఆవిష్కరించారు . వైబ్రేట్స్ ఆఫ్ కలామ్ సంస్థ ఇంత చక్కని స్ఫూర్తి గీతాన్ని యువత కోసం రూపొందించడం అభినందించ తగిన విషయమని కొనియాడారు . ఈ కార్యక్రమాలో సంస్థ బాధ్యులు ట్రస్టీ తొళ్ళ శ్రీను , సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రతినిది ఓరుగ%శీ%టి రంజిత్ , జహిర్ పాషా , కిషోర్ , శివ , శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు . కలాం చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు .

### సిబ్బంది సంక్షేమం తో పాటుగా వారు అందించిన సేవల యందు ప్రతిభను గుర్తిస్తూ

## ఉన్నతాధికారుల సమక్షంలో 81 రివార్డులను అంద జేసిన నగర పోలీసు కమీషనర్ శనివారం నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చీ

**విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు :** సిబ్బంది సేవలను గుర్తిస్తూ ప్రతీ నెలా నిర్వహించే క్రైమ్ రివ్యూ మీటింగ్ నందు నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో ఈ నెల ఉత్తమ సేవలు అందజేసిన సిబ్బందిని ప్రోత్సహిస్తూ రివార్డ్ మంజూరు ఆర్డరును అంద జేయడం జరిగినది. నగర పోలీసు శాఖ నందు హోంగార్డు నుండి సిఐ స్థాయి అధికారుల వరకూ వారు నిర్వహిస్తున్న విధులకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి నెలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తగు రివార్డులు అందజేసి, మరింత సమర్ధ వంతముగా విధులు నిర్వహిస్తూ అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం మరింత సురక్షితముగా ఉండే దిశగా చర్యలు తీసుకున్న నగర సీపీ గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో చోరీ కాబడిన సొత్తు ఇతర వస్తువులను రికవరీ చేసిన పలు కేసులలో బెయిల్ పై వచ్చి తిరిగి బాధితురాలి పై దాడి చేయుటకు ప్రయత్నించిన నింది తుడిని సకాలంలో చాకచక్యంగా అరెస్టు చేసిన పొక్సో కేసులో బహి రంగ మద్యపానం చేస్తున్న వారిని మరియు వ్యభిచారం చేస్తున్న విటులను సంబంధిత పోలీసు స్టేషన్ కు అప్పజెప్పిన పోలీసు డ్రైవర్ కు,డికొయ్ ఆపరేషన్ నందు వీడ్ ఆయిల్ సింథటిక్ డ్రగ్స్ తో పాటూ గంజాయి స్వాధీనం చేసుకున్న కేసు వంటి పలు కేసులు ఛేదించుటలో ఉత్తమ ప్రతిభ కన బరిచిన 81 మంది పీసీ నుండి సీఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు సిపి రివార్డులు మంజూరు చేసి సిబ్బంది అందరూ ప్రేరణ చెంది మరింత మెరుగ్గా విధులు నిర్వ ర్తించేలా ఈ రోజు నెలవారీ నిర్వ హించే క్రైమ్ మీటింగ్ కు ముందు నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో రివార్డు మంజూరు ఆర్డరును ఇవ్వడం జరిగినది. ముందెన్నడూ లేని విధముగా సిపి తమ ప్రతిభను గుర్తించి ఉన్నతా ధికారుల సమక్షంలో ఈ రివార్డులు అందజేయడం పట్ల సిబ్బంది అందరూ విధులు మరింత సమర్ధవంతముగా నిర్వహించ డానికి ఎంతో ప్రేరణగా ఉందని తెలుపుతూ సిపి డా.శంఖబ్రత బాగ్చి



ఐపిఎస్.కి తమ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు.

## ఏపీకి అదనంగా 30 మంది ఐపీఎస్ లు

- 13 జిల్లాలను 26 జిల్లాలగా మార్చిన క్రమంలో ఏపిలో ఐపీఎస్ ల కొరత



**విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అదనపు ఐపీఎస్లను కేటాయించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసిన సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ఐపీఎస్ల కొరత, ఇతర అంశాలపై వివరించారు. కొత్త జిల్లాల ఏర్పాటు కారణంగా మరింత మంది అధికారుల అవసరము ఉందని విన్నవించారు. ఈనేపథ్యంలో కేంద్ర హోం శాఖ అదనంగా 30 మంది ఐపీస్ అధికారుల్ని కేటాయించింది. దీంతో ప్రస్తుతం ఏపీలో 144గా ఉన్న ఐపీఎస్లు సంఖ్య 174కి చేరనుంది.

## మేకల దొడ్డిలో వీధి కుక్కల అరాజకీయం

- ఇప్పుడైనా ప్రజలను జంతువుల్ని ప్రభుత్వ అధికారులు కాపాడుతారా లేదా



**సికింద్రాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** మేడ్చల్ జిల్లా లాల్ గాడి మలక్పేట్ గ్రామంలో గొర్రెల దొడ్లో లో రాత్రి నాలుగు కుక్కలు వచ్చి విరంగం చేసినాయి. కుక్కలు 41 గొర్రెలను కొరికి చంపినాయి 10 గొర్రెలకు గాయాలు అయినాయి గొర్రెల యజమాని నర్సింలు మాట్లాడుతూ నాకు ఆధారం గొర్రెల తో బతుకుదెర్వని ఆవేదన చెందినారు నన్ను ప్రభుత్వము ఆదుకోవాలని కోరుకుంటున్నాను శోకసముద్రంలో కుటుంబ సభ్యులు ను పెద్ద సంఖ్యలో గ్రామస్తులు బాధితులను ఓదార్పుతున్నారు. గ్రామంలో కుక్కలు వీరంగం సృష్టించిన పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు కుక్కలు నుండి చిన్నపిల్లలను పెద్దలను కాపాడాలని కోరిన పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది.

## ఘనంగా సూదిని జైపాల్ రెడ్డి ఐదవ వర్ధంతి వేడుకలు



**మిడ్జిల్, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన కీర్తిశేషులు సూదిని జైపాల్ రెడ్డి ఐదవ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని జాతీయ రహదారి ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆల్వాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలలో పెను మార్పులు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానం జోడించి సామాజిక అభివృద్ధికి దోహదపడిన నాయకుడిగా జైపాల్ రెడ్డి చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గౌస్, మల్లికార్జున్రెడ్డి, సాయిలు, పర్వతాలు, జహీర్, బీరప్ప, జహంగీర్, వెంకటయ్య, నరసింహ, బాలయ్య, బిక్షపతి,అశోక్, తాహెర్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com